మీ కొడుకుని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం

పోలీసుల పేరుతో.. రూ.50 వేలు వసూలు

మధురానగర్ పీఎస్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, అక్టోబర్ 25: మీ కుమారుడిని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం.. అతడు కేసు నుంచి బయటపడాలంటే డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేసిన నేరగాళ్లు.. పలు దఫాలుగా బాధితురాలి నుంచి రూ.50 వేలు వసూలు చేశారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. శాతవాహన కాలనీ, నారాయణపేటకు చెందిన రబియా నాజ్‌నీన్ రహ్మత్‌నగర్‌లోని తమ బంధువుల వద్దకు వచ్చింది. ఈ సమయంలోనే ఆమెకు వాట్సాప్ కాల్ వచ్చింది. మేము హైదరాబాద్ పోలీస్‌స్టేషన్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ కుమారుడిని లైంగికదాడి కేసులో అరెస్ట్ చేశాం.. అని చెప్పారు. తన కుమారుడితో మాట్లాడించాలని తల్లి కోరగా.. మాట్లాడే స్థితిలో లేడని.. మీ బాబు ఏడుపు వినండి.. అంటూ నలుగురి ఏడ్పులు వినిపించారు. అందులో ఉన్నది తన కుమారుడి గొంతునేని భావించింది. బాధితురాలిని కేసు పేరుతో భయపెట్టిన నేరగాళ్లు రూ.50 వేలు వసూలు చేశారు. ఇంకా డబ్బు డిమాండ్ చేయడంతో అనుమానించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసును బాధితురాలు నివాస ముండే నారాయణపేటకు బదిలీ చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వైద్యురాలి మృతి

వెంగళరావునగర్, అక్టోబర్ 25: అనుమానాస్పద స్థితిలో వైద్యురాలు మృతి చెందిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం హుబ్లీకి చెందిన సుభాష్ సోమాసింగ్ పవార్‌కు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరిలో పెద్ద కూతురు నేహా పవార్ (25) బంగ్లాదేశ్‌లోని జీఎంసీ వైద్య కళాశాలలో ఇటీవల ఎంబీబీఎస్ పూర్తి చేసింది. స్వదేశానికి తిరిగి వచ్చిన ఆమె నిబంధనల ప్రకారం ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ పరీక్షకు హాజరయ్యేందుకు శిక్షణ కోసం అమీర్‌పేటలోని మీడియన్ ప్లాజాలోని మిస్ట్ కోచింగ్ సెంటర్‌లో చేరింది. సమీపంలోని బీవీకే గర్ల్స్ హాస్టల్‌లో ఉంటున్న నేహా పవార్.. బుధవారం రాత్రి 8 గంటల సమయంలో కడుపునొప్పిగా ఉందంటూ ఉన్నట్టుండి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో హాస్టల్ వాచ్‌మన్ ఆమె తండ్రికి సమాచారమిచ్చాడు. తిరిగి 9 గంటల సమయంలో నేహా తల్లిదండ్రులకు ఫోన్ చేసిన వాచ్‌మన్.. స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ నేహా పవార్ మృతి చెందినట్టు చెప్పాడు. మరుసటి రోజు గురువారం నగరానికి చేరుకున్న తల్లిదండ్రులు.. కూతురు మరణం పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న ఎస్ఆర్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మెడికల్ షాప్‌పై డీసీఏ దాడులు

రూ.1.15లక్షల విలువజేసే 19 రకాల ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా యథేచ్ఛగా ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్ షాప్‌పై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.1.15 లక్షల విలువజేసే 19 రకాల ఔషధాలను సీజ్ చేశారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌లోని పీ అండ్ టీ కాలనీకి చెందిన నీరకంటి నగేశ్ స్థానికంగా ఉన్న మహాలక్ష్మీ గణపతి కాంప్లెక్స్‌లో డీసీఏ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మెడికల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు మెడికల్ షాప్‌పై దాడులు జరిపి, రూ.1.15లక్షల విలువజేసే 19రకాల ఔషధాలను సీజ్ చేశారు. ఈ దాడుల్లో సరూర్‌నగర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జె.నాగరాజు, హయత్‌నగర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రాజు పాల్గొన్నారు.

అర్హత లేకుండానే క్లినిక్..

అర్హత లేకుండానే యథేచ్ఛగా మెడికల్ ప్రాక్టీస్ చేయడమే కాకుండా.. నిబంధనలకు విరుద్ధంగా మందులు సైతం విక్రయిస్తున్న ఒక నకిలీ క్లినిక్‌పై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో 1.85 లక్షల విలువైన ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. అధికారుల కథనం ప్రకారం.. పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన రతన్ బిస్వాస్ పుప్పాలగూడలోని లంబాడిగూడలో 'బాలాజీ క్లినిక్' పేరుతో ఓ క్లినిక్‌ను స్థాపించి, సరైన విద్యార్హత లేకపోయినా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అంతేకాకుండా.. నిబంధనలకు విరుద్ధంగా, డీసీఏ అనుమతి లేకుండానే ఔషధాలను సైతం విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు నకిలీ క్లినిక్‌ను సీజ్ చేయడంతో పాటు అందులో విక్రయిస్తున్న రూ.1.85 లక్షల విలువజేసే 34 రకాల ఔషధాలను సీజ్ చేశారు.

నిషేధిత ఇంజిక్షన్లు విక్రయిస్తున్న..

అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

ఖైరతాబాద్: నిషేధిత ఇంజిక్షన్లను విక్రయిస్తూ.. అవసరమైన వారికి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను టీన్యాబ్, పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ పెడ్లర్ విజయ్ కుమార్ గుప్తా (25) నేతృత్వంలో యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌కు చెందిన మహ్మద్ నయీముద్దీన్ (39) ద్వారా నిషేధిత పెంటాజోసిన్ ఇంజిక్షన్లు (మత్తు ఇంజిక్షన్లు) విక్రయిస్తూ, అవసరమైన వారికి సరఫరా చేస్తున్నారు. నగరంలోని మల్కాజిగిరి, నేరేడ్‌మెట్ కందిగూడకు చెందిన నామ్‌దేవ్ మహేశ్ అలియాస్ సిద్ధూ (32), బీఎల్ఆర్‌నగర్‌కు చెందిన శైలేంద్ర లవన్ కుమార్ యాదవ్ (27), న్యూమిర్జాల్‌గూడకు చెందిన సురేశ్ సాయి కిరణ్ (28), బాలసరస్వతీనగర్‌కు చెందిన ముదిగొండ మనీశ్ యాదవ్ (30), ఓల్డ్ మల్కాజిగిరికి చెందిన జెల్లల నిఖిల్ యాదవ్ (30) ఇంజిక్షన్లను సదరు పెడ్లర్ల నుంచి కొనుగోలు చేశారు. పక్కా సమాచారంతో టీన్యాబ్, పంజాగుట్ట పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో సరఫరాదారు మహ్మద్ నయీముద్దీన్‌తో పాటు కొనుగోలు దారులను అరెస్టు చేశారు.

డ్రగ్స్ పెడ్లర్ విజయ్‌కుమార్ నేపథ్యం..

బీహార్‌కు చెందిన విజయ్‌కుమార్ ఇంటర్మీడియేట్ పూర్తయిన తర్వాత కుటుంబ పోషణ కోసం కిరాణా వ్యాపారం ప్రారంభించాడు. ఈ ఏడాది జనవరిలో ఆర్‌జీజీఎస్ మెడికల్ షాపులో పనికి చేరాడు. అక్కడ చాలా మంది వినియోగదారులు పెంటాజోసిన్ ఇంజిక్షన్ కోసం బారులు తీరేవారు. అవసరమైతే ఆ ఇంజిక్షన్ కోసం ఎంత ఖర్చయినా పెట్టే వారు. దీంతో ఈ మత్తు వ్యాపారం లాభసాటిగా ఉంటుందని భావించి.. సొంతంగా పాట్నాలోని బూత్‌నాథ్ రోడ్‌లో సరస్వతి ఎంటర్‌ప్రైజెస్ పేరుతో దుకాణం తెరిచాడు. స్వయంగా ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్‌గా అవతారమెత్తాడు. హాజీపూర్‌లోని మా సుశీల దేవి హాస్పిటల్‌లో కెమిస్ట్‌గా పనిచేసే విజయ్ కుమార్‌తో ఏర్పడిన పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఏకంగా ఈ మత్తు ఇంజిక్షన్లను ఇండియా మార్ట్ ద్వారా అవసరమైన వినియోగదారులకు సరఫరా చేయడం మొదలుపెట్టారు. ఇలా తన మత్తు సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వివిధ రాష్ట్రాల్లో కస్టమర్లకు పెంటాజోసిన్ ఇంజిక్షన్లు సరఫరా చేశాడు.

ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డికి వినతి పత్రాన్ని ఇస్తున్న కూరెళ్ల మహేశ్ కుమార్

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు..

జాయినింగ్ రిపోర్టు గడువు పొడిగించాలని వినతి

మలక్‌పేట, అక్టోబర్ 25: ఐసెట్ కౌన్సెలింగ్ ద్వారా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థుల జాయినింగ్ రిపోర్టు తేదీని మరో 15 రోజులు పొడిగించాలని కోరుతూ తెలంగాణ సోషలిస్టు స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెళ్ల మహేశ్ కుమార్ తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఫీజు బకాయిలు చెల్లించనందున ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు డిగ్రీ పాస్ సర్టిఫికెట్లు ఇవ్వలేదని, దీంతో విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోలేదని తెలిపారు. ఉద్యోగ భృతి కల్పించే కోర్సులు అయినందున వారికి తీరని అన్యాయం జరుగనున్నదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాయినింగ్ రిపోర్టు తేదీని మరో 15 రోజులు పొడిగించాలని కోరారు. చైర్మన్‌ను కలిసిన వారిలో టీపీఎస్ఎస్ఏ గ్రేటర్ అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

నరదృష్టి తొలగిస్తామంటూ మోసాలు

ఇద్దరు కిలాడీ లేడీల అరెస్ట్

బంజారాహిల్స్, అక్టోబర్ 25: నరదృష్టి తొలగించేందుకు పూజ చేస్తామంటూ నమ్మించి.. డబ్బుతో ఉడాయించి తప్పించుకొని తిరుగుతున్న ఇద్దరు కిలాడీ లేడీలను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 7లో నివాసముంటున్న కరుణ చిట్టినేని ఇంటికి ఈ ఏడాది ఫిబ్రవరి 9న ఇద్దరు మహిళలు వచ్చారు. వంటి నిండా పసుపు, కుంకుమతో అమ్మవారి దీక్షలో ఉన్నట్టు కనిపించిన వారిద్దరూ కరుణ ఇంట్లోకి వచ్చారు. తాము బంజారాహిల్స్ రోడ్ నం. 4లో ఉంటామని, అక్కడ అమ్మవారి ఆలయం నిర్మిస్తున్నామంటూ నమ్మబలికారు. ఆలయ నిర్మాణం కోసం చందా ఇవ్వాలని కోరారు. చందా ఇచ్చిన తర్వాత కరుణను మాటల్లోకి దించిన ఆ ఇద్దరు మహిళలు.. మీకు నరదృష్టి ఉన్నదని, దీంతో కుటుంబంలో అశాంతి, కష్టాలు వస్తాయని నమ్మబలికారు. నరదృష్టిని తొలగించేందుకు పూజ చేస్తామని చెప్పారు. ఇంట్లోనుంచి డబ్బు, నిమ్మకాయలు, ఎండుమిర్చి, ఉప్పు తేవాలని సూచించారు. ఇంట్లో నుంచి రూ.70వేల నగదుతో పాటు ఇతర సామగ్రిని తీసుకురాగా.. వాటిని కొంగులో కట్టినట్టు నటించి డబ్బులు తస్కరించారు. మరుసటి రోజు కొంగు విప్పి చూసుకోవాలని చెప్పిన మహిళలు.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితురాలు మరుసటి రోజు జరిగిన మోసాన్ని గుర్తించి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను కూడా గుర్తించారు. మోసానికి పాల్పడిన నిజామాబాద్ జిల్లాకు చెందిన శారదక్కల కవిత(50), కోడపల్లి మాధవి(40) దమ్మాయిగూడ సమీపంలో ఉంటున్నారని, ఇదేవిధంగా అమాయకులను నమ్మించి మోసాలకు పాల్పడుతుంటారని పోలీసుల దర్యాప్తులో తేలింది. వీరిద్దరిని శుక్రవారం అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

మనస్తాపంతో భార్య ఆత్మహత్య

వెంగళరావునగర్, అక్టోబర్ 25: సివిల్ కాంట్రాక్ట్ పనులు చేసి అప్పులపాలైన భర్త ఊరిలో ఉన్న ఆస్తిని అమ్మేస్తున్నాడనే మనస్తాపంతో భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా నందిగామకు చెందిన మారం కామేశ్వర రావు సివిల్ కాంట్రాక్టర్. కాంట్రాక్ట్ పనుల్లో నష్టపోయి అప్పుల పాలయ్యాడు. దీంతో రెండేండ్ల కిందట ఊరిలోని ఇంటిని ఖాళీ చేసి.. కామేశ్వరరావు అతడి భార్య సత్యవాణి(56) కలిసి నగరానికి వచ్చారు. మధురానగర్‌లో ఉంటున్న కూతురు లక్ష్మీప్రసన్న వద్ద ఉంటున్నారు. అప్పులిచ్చిన వారి ఒత్తిడి పెరగడంతో ఊరిలో ఉన్న ఆస్తిని అమ్మేసి అప్పులు తీర్చేద్దామని భావించిన కామేశ్వర రావు ఊరెళ్లాడు. కుమార్తె లక్ష్మీప్రసన్న తన తల్లి సత్యవాణికి చెప్పి డ్యూటీకి వెళ్లిపోయింది. లక్ష్మీప్రసన్న తిరిగి ఇంటికి వచ్చే సరికి తల్లి సత్యవాణి ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ దవాఖాన మార్చురీకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సైరన్.. మల్టీ టోన్డ్ హారన్స్ సీజ్

ఖైరతాబాద్, అక్టోబర్ 25: ఎలాంటి అనుమతులు లేకుండా సైరన్లు, మల్టీ టోన్డ్ హారన్స్‌తో తిరుగుతున్న వాహనాలను సైఫాబాద్ ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. గత రెండు రోజులుగా సైఫాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్, ఎస్సై వినయ్‌కుమార్ నేతృత్వంలో పోలీసు స్టేషన్ పరిధిలోని రవీంద్రభారతి, రోటరీ చౌరస్తా, ఎన్టీఆర్ మార్గ్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం 15 సైరన్లు, 12 మల్టీ టోన్డ్ హారన్స్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ తెలిపారు.

క్రెడిట్ కార్డు బకాయి పేరిట రూ.లక్ష టోకరా

పోలీసుల సాయంతో రూ.96 వేలు ఖాతాలో డిపాజిట్

వెంగళరావునగర్, అక్టోబర్ 25: క్రెడిట్ కార్డు బకాయి పేరుతో బురిడీ కొట్టించి.. రూ. లక్ష వసూలు చేసి ఉడాయించాడో మోసగాడు. సకాలంలో స్పందించి.. ఆ మోసగాడికి ఫోన్ చేయడంతో బాధితుడికి రూ.96 వేలు ఫోన్ పే ద్వారా తిరిగొచ్చాయి. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఎం.వినోద్ కుమార్ హైటెక్ సిటీలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో పని చేస్తున్నాడు. వినోద్‌కు కొటాక్ మహేంద్ర బ్యాంకు క్రెడిట్ కార్డు ఉంది. కొద్ది రోజులుగా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాలని బ్యాంకు సిబ్బంది నుంచి ఫోన్లు వస్తున్నాయి. అయితే, ఈనెల 22న ఓ వ్యక్తి ఫోన్‌చేసి క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాలని కోరడంతో.. ప్రస్తుతం నేను హైటెక్ సిటీలోని తన కార్యాలయానికి వెళ్తున్నాను.. ఆఫీస్‌కు వస్తే క్రెడిట్ కార్డు బకాయి డబ్బు చెల్లిస్తానని వినోద్ చెప్పాడు. నేను అమీర్‌పేట వరకు వస్తాను.. అక్కడ డబ్బు చెల్లించాలంటూ ఆ వ్యక్తి వినోద్‌తో చెప్పాడు. అమీర్‌పేట మెట్రో స్టేషన్ వద్ద కలిసిన వ్యక్తికి రూ.75 వేలు ఫోన్ పే ద్వారా, రూ.25 వేలు నగదు రూపంలో చెల్లించిన వినోద్ అక్కడి నుంచి ఆఫీస్‌కు వెళ్లిపోయాడు. ఎంత సేపటికీ డబ్బులు చెల్లించినట్టు మెసేజ్ రాలేదు. దీంతో కొటాక్ మహేంద్ర బ్యాంకుకు వెళ్లి ఆరా తీశాడు. డబ్బు జమ కాలేదని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో కంగుతిన్నాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు ఆ మోసగాడికి ఫోన్ చేయడంతో.. బాధితుడి ఫోన్ పేకు రూ.96 వేలు తిరిగి పంపాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335088

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-332542

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-334825

TOURS & TRAVELLS

★మహాదేవ టూర్స్: 6/11 కాశీ, 16/11 కామాఖ్యా, 25/11 రామేశ్వరం బస్సు, 11/12 కర్ణాటక, 21/2 కాశీ యాత్ర @ 9908844377. NT-336740

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 9666607146. NT-338784

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం. 9990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339360

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే||క||, ఆల్ డె||, స్పాట్ రిజి||, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546. NT-336726

FLAT FOR SALE

★Luxurious 3 BHK Flat for Sale: 2200 Sft., Ready to move, Each Floor One Flat, Near Astalaxmi Temple, Telephone Colony, Road No. 2, RK Puram. 9246733551, 9063829533. NT-336729

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-338769

PLOT FOR SALE

నాగార్జునసాగర్ రోడ్ యాచారం
శ్రీశైలం హైవే కడ్తాల్
HMDA & DTCP ...
SREEJA DEVELOPERS
Behind Raghavendra Hotel, Vanasthalipuram, Hyd.
9440919381
9700363377

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd, New 2&3 BHK, 1000-1550 Sft @ 5500 Per SFT. Gym, Party Area, 100% Vastu, Power Backup Ph: 9989225665, 8790738313. NT-334845

★Kukatpally prgt ngr Hi-Rise 36 floors 2BHK flats 53L, 3 BHK 69L. ECIL kapra indp house gated G+2 120 sqyds RS.1.75 CR Rents 40K. cheguntа plots RS 24L, narketpally plot 100yds 6L, Janagam yerragollaphad 605yds farm land RS 4 L. Narayankhed Kanti 605 yds 6L, cont. 9059163247 NT-332541

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356

★ప్రైవేట్ ఆఫీసులలో, షాపింగ్ మాల్స్‌లలో, వివిధ సంస్థలు మరియు కంపెనీలలో పని చేయుటకు కనీసం టెన్త్/ఇంటర్/ఏదైనా డిగ్రీ (పాస్/ఫెయిల్) అయిన ఆసక్తిగల అభ్యర్థులు (M/F) కావలెను. Cell: 9100479493. NT-335099

★స్త్రీ/ పు||లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th- డిగ్రీ, 8 గం||లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్‌మెన్ 8గం||లు, జీతం: DGR పేమెంట్, హౌస్ కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-336739

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ 50 వేల వరకు. ఇన్సెంటివ్+ అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339359

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-0190

★ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్స్ కావలెను. అర్హత: ITI (Electrical) వర్క్ లొకేషన్ కొండాపూర్, హైదరాబాద్. సంప్రదించండి: 8978192187 NT-56

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9966406784, 9000700459. NT-98842

కావలెను

★నిరుద్యోగ యువతీ యువకులకు జీవితంలో ఆర్థికంగా స్థిరపడే గొప్ప వ్యాపార అవకాశం (పార్ట్ టైం/ఫుల్ టైం) కలదు. ఆసక్తి గల వారు వెంటనే సంప్ర|| సెల్: 6281742143. NTK-335005

CHANGE OF NAME

★I, SANJEEVAKUMAR (SSC), S/o. Peeraji, R/o. 2-578/1, Old Hafeezpet, Miyapur, RR-500 049, TG. have mentioned in the Aadhar has My Name MANE SANJEEVAKUMAR both Names Same person for future purpose. NT-334846

PLOT FOR SALE

యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంక్ లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో. Contact: 8106340199

CHANGE OF NAME

★I, Avadhanam Jayalakshmi (old name) W/o. A. Siva Rama Sarma, F.No: A25, Pl.No: 301, Sri Sai Akshaya Aprt, Simhapuri colony, Bowrampet, Medchal-Malkajgiri (Dt), Telangana St-43, have changed my name as Vattipalli Jayalakshmi (new name) vide affidavit sworn before notary B. Sudhakar, GOMS No:1891 on 26.09.2024 at Hyderabad. NT-336741

★I, Smt. KHASIM BE legally wedded wife of Ex. No.14916803H, Ex. NK, SHAIK D.K. SAHEB, R/o. H.No. 2-4-118/E/46/A, Swaroop Nagar, Uppal, Medchal- Malkajgiri Dist-500039, T.S, I have Changed My Name From "KHASIM BE" To DUDEKULA KASIM BEE Variation of Name In The Army And Civil Documents. NT-334846

★I, VANCHA PURSHUTHAM REDDY, R/o. Flat-307, SSR INFRA, Thirumala Heights, Suchitra, Quthbullapur, M-M TS-055, changed my name as VANCHA PURUSHOTHAM REDDY, S/o. VANCHA RAJESHWAR REDDY. NT-336741

★I, Naga Roshini Devi Kapparapu D/o Vasudeva Rao Mekhapothula H.No. 2-3-608/9/HVH/301, Sainagar colony, Nagole, R.R. Dist, T.S. 500068, my former name / my surname MN.Roshini Devi, D/o MS. Vasudev Rao, Changed my new name as Naga Roshini Devi Kapparapu D/o Vasudeva Rao Mekhapothula. It's all purpose. NT-339363

LOST

★I, BILLAKANTI RAM REDDY S/o B. NARSI REDDY R/o. H.No: 8-1-59/96, Nirmala Nagar Colony, Karmanghat Village, Saroornagar (M) R.R. Dist., T.S-500079, Lost my original Registration Link Document with Regn No: 4154 of 1985 Dated 03/04/1985 SRO Hyderabad East (Hayathnagar SRO) When I was taking Xerox Copy of the Document while I am going through Meerpet X Road on 21/10/24, If anybody found please cont: 9848488791 NT-339362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గచ్చిబౌలి నిథిమ్‌లో మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

నిథిమ్‌లో మహిళా శక్తి క్యాంటిన్ శిక్షణ పూర్తి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 25: గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో మహిళలకు 10 రోజులుగా కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (ఎస్ఈఆర్‌పీ), తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ల సంయుక్తాధ్వర్యంలో అక్టోబర్ 16 నుంచి 25వ తేదీ వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. మహిళలకు తమ క్యాంటిన్ల నిర్వహణ కోసం అవసరమైన వంటకాల తయారీతో పాటు స్వీట్లు, బిర్యానీ వంటి వంటకాల తయారీపై శిక్షణ ఇచ్చినట్టు నిథిమ్ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు.

శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఎస్ఈఆర్‌పీ సంస్థ సీఈఓ దివ్య, నిథిమ్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గణేశ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నిథిమ్ అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అండగా ఉందాం

అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలతో నార్త్‌జోన్ పోలీసులు

సిటీబ్యూరో, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ): నార్త్‌జోన్ పోలీసులు, జీహెచ్ఎంసీ, కంటోన్మెంట్ బోర్డు, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, కార్మిక శాఖలతోసహ పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో వీధులలో ఉంటున్న నిరాశ్రయులకు సంబంధించిన సమస్యలపై చర్చించినట్టు డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. వీధులలో నివాసమున్న వారికి షెల్టర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వీధుల్లో ఉంటూ మృతి చెందుతున్న గుర్తు తెలియని వారి సంఖ్య పెరుగుతున్నదని తెలిపారు. అలా మృతి చెందిన వారు గుర్తు తెలియని వ్యక్తులుగానే మిగిలిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారి కోసం తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా షెల్టర్లు ఏర్పాటు చేయడం, వారికి వైద్య సేవలందించడం, మానసిక నిపుణులతో వైద్య సేవలందించడం, మృతి చెందిన వారికి గౌరవప్రదంగా చివరి కార్యక్రమాలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం లాంటి అంశాలపై చర్చించినట్టు డీసీపీ తెలిపారు. ఇందులో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం తీసుకోవడం వంటి అంశాలపై కూడా చర్చించినట్లు వివరించారు. ఈ అంశాలపై తగిన ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

మణికొండ, అక్టోబర్ 25: ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది.

పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా తణుకు ప్రాంతానికి చెందిన నాగప్రభాకర్ గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తూ.. కోకాపేటలోని విరూపాక్ష మెన్స్ హాస్టల్‌లో ఉంటున్నాడు. కాగా, గత కొన్ని రోజులుగా అతడు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఎవ్వరూ లేని సమయంలో తన హాస్టల్ భవనం ఎనిమిదో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చోరీ

విద్యార్థులను విచారిస్తున్న పోలీసులు.!

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 25: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొంత కాలంగా పాఠ్య పుస్తకాలు, వస్తువులు, సామగ్రి చోరీకి గురవుతున్నాయి. కళాశాలలోకి చొరబడుతున్న దుండగులు కొన్ని వస్తువులను ధ్వంసం చేస్తున్నారు. దీంతో కళాశాల అధ్యాపకులు, స్థానికులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో నలుగురు విద్యార్థులను అనుమానిస్తూ విచారించగా.. వారు ఏ తప్పు చేయలేదని చెప్పారు. ఆ నలుగురు విద్యార్థులను ప్రస్తుతం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత 15 రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు కళాశాలలోకి వచ్చి లైబ్రరీలోని పాఠ్య పుస్తకాలు చోరీ చేస్తూ, తాగునీటి పైపులు, ల్యాబ్‌లో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సొత్తును బయటకు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. దీంతో అధ్యాపకులు, స్థానికులు నిఘా పెట్టారు. కాగా, గురువారం రాత్రి నాలుగురు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై వచ్చి.. కళాశాల పాత భవనం పైనుంచి కళాశాలలోకి వెళ్లారు. వారిని స్థానికులు పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనాల తాళం చెవిలను తీసుకొని, శుక్రవారం ఉదయం కళాశాలకు రావాలని, లేకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించి, పంపించారు. దీంతో శుక్రవారం ఉదయం ఆ నాలుగురు విద్యార్థులు కళాశాలకు వచ్చి.. మేము ఏ తప్పు చేయలేదని వేడుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడికి వచ్చిన పోలీసులు ఆ నాలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తీసుకువెళ్లారని తెలిపారు. నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నాం.. విచారిస్తున్నాం.. అని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేయలేదని తెలిపారు.

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్‌లో ఫ్రీ లెఫ్ట్ నిషేధం

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ఫ్రీలెఫ్ట్ లేదంటూ ఏర్పాటు చేసిన బోర్డుతో వాహనదారులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఏడాది నుంచి ఫ్రీ లెఫ్ట్ అమలులో ఉంది. వాహనాలు కూడా సాఫీగా వెళ్లాయి. చెక్‌పోస్ట్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డుతో వాహనదారులు ముందుకు వెళ్లాలా.! లేదా.! అనే ఆందోళనకు గురవుతున్నారు. చెక్‌పోస్ట్ వద్ద విశాలమైన రోడ్డు అందుబాటులో ఉన్నప్పటికీ ఫ్రీ లెఫ్ట్ లేకపోవడంతో అనవసరంగా ట్రాఫిక్ జామ్‌తో పాటు విపరీతంగా హారన్లు మోగిస్తున్నారు. దీంతో శబ్ద కాలుష్యం కూడా ఏర్పడుతోందని, వెంటనే ఇక్కడ ఫ్రీ లెఫ్ట్‌ను పునరుద్ధరించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

- బంజారాహిల్స్, అక్టోబర్ 25